ప్రజాశక్తి

బుధవారం 17 మే 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వడదెబ్బకు ఇద్దరు మృతి

శంకరరెడ్డి (ఫైల్)

ప్రసాదరావు (ఫైల్)

ప్రజాశక్తి-జరుగుమల్లి

వడదెబ్బకు ఇద్దరు మృతిచెందిన ఘటన ప్రకాశం జిల్లాలో వేర్వేరు చోట్ల జరిగింది. జరుగుమల్లి మండల పరిధిలోని కె.బిట్రగుంట గ్రామానికి చెందిన పుట్టా శంకరరెడ్డి(62) వడదెబ్బకు గురై మృతిచెందారు. శంకరరెడ్డికి భార్య, వికలాంగురాలైన కుమార్తె ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం ఇదే గ్రామంలో ఎండ తీవ్రతకు పొందూరి సుబ్బరామిరెడ్డి(65), పాపిశెట్టి సూరి(55), సాదినేని సుబ్బాయమ్మ(65) మృత్యువాతపడ్డారు.

సంతనూతలపాడు రూరల్: సంతనూతలపాడు, శాంతినగర్‌కు చెందిన వంకాయలపాటి ప్రసాదరావు(65) వడదెబ్బకు గురై మంగళవారం ఉదయం మృతి చెందాడు. మతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పిసిపల్లిలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత

పిసిపల్లి: మండలంలో మంగళవారం ఉష్ణోగ్రత 48 డిగ్రీలు నమోదైంది. ఉదయం 10 గంటలకే పిసిపల్లి మండలంలోని షాపులు, దుకాణాల వద్ద జనసంచారం ఉండటం లేదు. సాయంత్రంతంటారు గంటలకు వేడి గాలులు తగ్గడం లేదు. ప్రధానంగా గేదెలు, మేకల మేత కోసం పొలాలకు వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గాయపడిన కందుల

రోడ్డుప్రమాదంలో

కందులకు తీవ్రగాయాలు

3లో

పేదవారికి మంచి జరుగుతుంటే..

తట్టుకోలేకపోతున్నారు..

- గత ప్రభుత్వంలో ముష్టి వేసినట్లు రూ.4 వేలు కొంతమంది మత్స్యకారులకే ఇచ్చేవారు..
- ప్రతిపక్షాల యుద్ధం జగన్‌తో కాదు జనంతోనే..
- వైయస్ఆర్ మత్స్యకార భరోసా నిధుల విడుదల సభలో సిఎం జగన్
- ఆక్వా పార్క్, ఫిషింగ్ హార్బర్‌కి శంకుస్థాపన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'గతంలో పాలన చేసిన వారు, వారికి మద్దతు ఇస్తున్న వారు తమ పాలనలో పేదవారికి మంచి జరుగుతుంటే తట్టుకోలేకపోతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. బాపట్ల జిల్లా, నిజాంపట్నంలో జరిగిన వైయస్ఆర్ మత్స్యకార భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సిఎం జగన్ బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో మత్స్యకార భరోసా సాయాన్ని జమ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భరోసా కింద రూ 123.52 కోట్లతో పాటు ఓఎన్‌జీసీ పైపులైన్ ఏర్పాటుతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది మత్స్యకారులకు కూడా రూ.108 కోట్ల ఆర్థిక సాయాన్ని జమ చేశారు. సభా వేదికగా సిఎం జగన్ మాట్లాడుతూ గతంలో మత్స్యకారులకు డీజిల్‌పై రూ.6 ఇస్తే తాము ఇప్పుడు రూ.9 ఇస్తున్నామని పేర్కొన్నారు. వేట సమయంలో చనిపోయిన మత్స్యకారులకు రూ.10 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. గతంలో 1100 బోట్లకు ▶ 2లో



మత్స్యకారులకు చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

వేడెక్కుతున్న ఒంగోలు రాజకీయం

- ఒంగోలులోనే పోటీ చేస్తానంటున్న బాలినేని
- ప్రస్తుత ప్రచారాలపై వ్యూహాత్మకంగా స్పందించిన దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అధిష్టానం పెద్దలపై చేసిన వ్యాఖ్యలతో జిల్లా రాజకీయాల్లో కొద్దిరోజులుగా అనిశ్చితి నెలకొంది. ఆయన రాజకీయ భవితవ్యం ఇప్పుడు పార్టీ వర్గాల్లో ఎజెండాగా మారింది. పలు రకాల చర్చలు సాగుతున్నాయి. సొంత పార్టీ నేతలే తనపై లేనిపోని ప్రచారాలు చేస్తున్నారంటూ బాలినేని ఆవేదన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.. దీంతో అక్కడ ఆయనకున్న స్థానం ఏమిటి? భవిష్యత్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారు? పార్టీలోనే ఉంటూ తన ఉనికి కోసం పోరాడతారా? లేక మరేదేమైనా కొత్త నిర్ణయం తీసుకుంటారా? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి.

వీటిపై బాలినేని స్పందించారు. నియోజక వర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తనపై తాజాగా జరిగే ప్రచారాలపై ఆయన స్పష్టత ఇచ్చారు. దర్శి, గిద్దలూరు, మార్కాపురంలో పోటీ చేస్తారనే ప్రచారం సాగుతోందని, ఇది సరైంది కాదని పేర్కొన్నారు. తాను ఒంగోలులోనే పోటీ చేస్తానని స్పష్టంగా వెల్లడించారు. కావాలనే ఇలాంటి ప్రచారాలు కొందరు చేస్తున్నారని చెప్పారు. వైసిపి వర్గాల్లో ఇప్పటికీ బాలినేని వ్యాఖ్యలు, తర్వాత పరిణామాలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఆయనకు మద్దతుగా ఎందరున్నారనేదీ స్పష్టత లేదు. అధిష్టానానికి వ్యతిరేకంగా ఇప్పుడు మాట్లాడితే ఇబ్బందులు వస్తాయనే భావనలో ఉన్నారు. దీంతో అందరూ మౌనంగానే ఉన్నారు. ఇక బాలినేనికి అండగా సీనియర్ నేత కరణం బలరాం, ఆయన తనయుడు వెంకటేశ్ ఉన్నారు. బాలినేనికి పార్టీలో జరుగుతున్న వ్యవహారాలపైనా, అధిష్టానం పెద్దలు ఆయన పట్ల వ్యవహరించే తీరుపైనా కరణం దృష్టి సారించారు. చీరాలలో తనకు అన్ని రకాలుగా సహకారం అందించిన బాలినేనికి ఈ విషయంలో పూర్తి సహకారం అందించేందుకే కరణం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. కరణంతో పాటు ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేతగా బాలినేని ఉన్నారు. ఇద్దరి మధ్య చాలా కాలంగా సన్నిహిత సంబంధాలున్నాయి. రాజకీయంగా ఇద్దరూ గతంలో చెరోపార్టీలో ఉన్నా వైరం ఎక్కడా లేదు. విమర్శలు, వివాదాలకు ఇద్దరూ దూరంగానే ఉన్నారు. చీరాలలో కరణం బలరాం, ఆయన తనయుడికి అన్ని రకాలుగా ప్రభుత్వం నుంచి, పార్టీ నుంచి ప్రాధాన్యతలు ఇప్పించడంలో బాలినేని కృషి కీలకంగా ఉంది. అక్కడ ఆమంచి కృష్ణమోహన్‌ను దూరంగా ఉంచడంతో పాటు పక్క నియోజకవర్గానికి పంపడంలోనూ బాలినేని పాత్ర కీలకంగా ఉంది. దీంతో ప్రస్తుతం పార్టీ నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలినేనికి సీనియర్ నేత కరణం బలరాం తెరచాటున అన్ని రకాలుగా అండదండలు అందిస్తున్నారు. భవిష్యత్ రాజకీయాలపైనా ఇద్దరూ దృష్టి సారించారు. దీంతో వీరిద్దరి వ్యూహం ఏమిటనేదీ చర్చగా మారింది. ఇప్పటికే పార్టీలు మారతారనే చర్చలు తెరపైకి వచ్చాయి. అవన్నీ పుకార్లుగానే ఉన్నా చేస్తున్నదంతా వైసిపి, తెలుగుదేశం పార్టీల్లోని నేతలు కావడం గమనార్హం. పార్టీలు మారుతున్నారనే చర్చ సామాన్యుల్లో ▶ 2లో

తాగునీటి సరఫరాను

నిరంతరం పర్యవేక్షించాలి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుండి మండల అధికారులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన అన్ని చోట్లకు ట్యాంకర్ల ద్వారా సరిపడా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పొదిలిలో అక్రమంగా వేసిన మోటర్లను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నీరు వృథాగా పోకుండా, పైపు లీకేజీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఉపాధి హామీ పనులు అన్ని చోట్లా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు పనులలో నాణ్యత ఉండాలన్నారు. ఈ పనులకు సంబంధించిన సగటు వేతనం పెరిగే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో వేతనాలకు సంబంధించి అవకతవకలు జరిగితే ఫీల్డ్ అసిస్టెంట్లు, సదరు అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అమృత్ సరోవర్ పనులు జరిగిన చోట మండల ప్రత్యేక అధికారులు ఈ పనులను సందర్శించి నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలను వారం రోజులలోపు కచ్చితంగా భర్తీ చేయాలని ఆయన ఆదేశించారు.

ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్.బి.కె. లు, హెల్త్ క్లినిక్‌లను వేగంగా పూర్తి చేయాలన్నారు. వాటి పురోగతి తెలిపేలా ఫొటోలను తనకు పంపించాలన్నారు. సచివాలయాలలో సేవలకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని ▶ 2లో

పేదవారికి మంచి జరుగుతుంటే..

తట్టుకోలేకపోతున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

సబ్సిడీ ఇస్తే ,ఇప్పుడు 20 వేల బోట్లకు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అరకొర సాయం అందేదని, గత ప్రభుత్వంలో ముష్టి వేసినట్లు రూ.4 వేలు కొంతమందికే ఇచ్చేవారని చంద్రబాబు ఐదేళ్లలో ఇచ్చింది కేవలం రూ.104 కోట్లు మాత్రమేనని గత ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గోదావరి జిల్లాలో ఫిషరీష్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, మత్స్యకారుల వలసలు లేకుండా కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టులను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే ఇచ్చామని తెలిపారు.

అధికారంపై కాంక్షతోనే టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొత్త అబద్ధాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పొత్తులు, ఎత్తులు, కుయుక్తలతో దిగజారి రాజకీయాలు చేస్తున్నారని సిఎం జగన్ మండిపడ్డారు. చంద్రబాబకు ఏది మంచి జరిగితే దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ అదే చేస్తానంటాడని, ఏ పార్టీని కలవాలో దత్తపుత్రుడికి చంద్రాబాబే చెప్తాడని పేర్కొన్నారు. బాబు చెప్తే దత్తపుత్రుడు బీజేపీ పక్కన చేరతాడని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే చంద్రబాబు గెలుపని పండగ చేసుకుంటారని, కర్ణాటకలో ఓడిన బీజేపీని తమతో కలిసి రావాలని వీళ్లే కోరతారని, వీరు చేస్తుంది జగన్‌తో యుద్ధం కాదు జనంతో యుద్ధమని అన్నారు. వీరు చేస్తుంది రాజకీయ పోరాటం కాదు.. అధికారం కోసం ఆరాటమని చెప్పారు. పేదలకు మంచి చేయాలన్న తపన, తాపత్రయం వారికి లేదన్నారు.

ఎన్ని వ్యవస్థలను తనపై ప్రయోగించినా 15 ఏళ్లుగా ఎక్కడా రాజీపడలేదని, ప్రజల తరపున నిలబడ్డానని, మంచి చేస్తున్నానని చెప్పారు. 'మీకు మంచి జరిగితే మీ బిడ్డకుతో నిలవండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాన మంత్రి, రాష్ట్రపతిని కలిస్తే చాలు నాపై దుష్ప్రచారం చేస్తారు. బీజేపీ, కాంగ్రెస్తో అంటకాగిన వాళ్లు నన్ను దూషిస్తున్నారు' అని విమర్శించారు. పొత్తులు పెట్టుకుని వివాహం చేసుకునేది వీళ్లేనని, విడాకులు ఇచ్చేది కూడా వీరేనని దుయ్యబట్టారు. మళ్లీ మళ్లీ పెళ్లిళ్లు చేసుకునేది వీళ్లేనని, మ్యాచ్ ఫిక్సింగ్ కూడా వీళ్లదేనని మండిపడ్డారు.

ఆక్వా పార్క్, ఫిషింగ్ హార్బర్‌కి శంకుస్థాపన

జిల్లాలోని నిజాంపట్నం మండలం, దిండి గ్రామంలో 280 ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.185 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న ఆక్వా పార్క్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. దీని ద్వారా 21 వేల మందికి ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని తెలిపారు. రూ.417 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న చీరాల ఓడరేవు ఫిషింగ్ హార్బర్‌కు కూడా సీఎం శంకుస్థాపన చేశారు. సముద్రంపై వేటకు వెళ్లే మత్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,767.48 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు సిఎం తెలిపారు.

తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన చెప్పారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న తోడు పథకానికి సంబంధించి లబ్ధిదారులకు బ్యాంకుల నుంచి రుణాలను ఇప్పించాలన్నారు. సచివాలయాల సిబ్బందికి సంబంధించిన ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రపోజల్స్ వెంటనే పంపించాలని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పి.డి. పేరయ్య, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. అధికారి ఉషారాణి, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీ రాణి, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీనివాసరావు, ఐ.సి.డి.ఎస్. పి.డి. ధనలక్ష్మి, ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మా రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : కాలం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని గుంటూరు జిల్లా వైసిపి యువజన అధ్యక్షుడు కాలం హరికష్ణారెడ్డి, శివాజీ ఎంటర్ ప్రైజెస్ అధినేత రాయపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో పాలడగు వెంకట్రావు మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర జిల్లాల కాక్‌బాల్ ఆహ్వాన క్రికెట్ పోటీలను మంగళవారం ప్రారంభించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. తొలుత మ్యాచ్‌లో రాజస్థాన్ రాకర్స్,రింగ్ స్టార్ సంతనూతలపాడు జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేపట్టిన రింగ్ స్టార్ సంతనూతలపాడు జట్టు 17.5 ఓవర్లలో 137 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ దిగిన రాజస్థాన్ రాకర్స్ టీము 18 ఓవర్లో ఐదు వికెట్లు 150 పరుగులు చేసి విజయం సాధించింది. రాజస్థాన్ రాకర్స్ జట్టుకు చెందిన గణేష్ దేవేంద్ర 30 బాల్స్‌లో 40 పరుగులు, టిమ్ 28 బాల్స్‌లో 36 పరుగులు, వీరేంద్రర్ బోబియ 21 బాల్స్‌లో 28పరుగులు సాధించిన జట్టు విజయానికి దోహద పడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు పాలడగు రాజీవ్, మౌనిక దంపతులు, కో ఆర్గనైజరు పాలడగు సందీప్ ,మండవ లక్ష్మి నారాయణ,పూనాటి మల్లికార్జున, పత్తిపాటి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంబిస్తున్న హరికష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు

విద్యార్థులకు కథల పోటీలు

ప్రజాశక్తి-మద్దిపాడు

గ్రంథాలయాల ద్వారా మంచి విజ్ఞానాన్ని పొందవచ్చునని విశ్రాంత ఉపాధ్యాయుడు బి. వెంకటేశ్వరరావు తెలిపారు.మద్దిపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు కథలు పోటీలు నిర్వహించారు.అనంతరం విద్యార్థుల చేత పుస్తక ఫఠనం చేయించారు. ఈ. కార్యక్రమం లో కాకుమాను సుబ్బారావు, గ్రంథపాలకురాలు వసుంధరా దేవి తదితరులు పాల్గొన్నారు.

20న ప్రవేశపరీక్ష : ప్రిన్సిపల్

ప్రజాశక్తి-సంతనూతల పాడురూరల్

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో /జూనియర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలలో 2023 –24 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ మెర్సీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 5,6 ,7 ,8 తరగతుల వారికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ, కళాశాలల వారికి మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

నాగులప్పలపాడు : మండల పరిధిలోని అమ్మనబ్రోలు నున్న బాలికల గురుకుల పాఠశాలలో 5, 6 ,7 8 తరగతుల్లో ప్రవేశానికి ఈనెల 20న ప్రవేశ పరీక్ష నిర్వహించ నున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ శైలజ ప్రియదర్శి ఓప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు 5 ,6 ,7,8 తరగతుల్లో ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జూనియర్, డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి ఐదు గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఎస్ జి. కోటయ్య ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌ను తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, సరైన వాహన పత్రాలు లేని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వేడెక్కుతున్న ఒంగోలు రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడా ఎవరిపైనా లేదు. పార్టీల్లోని ముఖ్యమైన క్యాడర్లలోనే ఇదంతా సాగుతోంది. వీటిపై నేతలు మళ్లీ ప్రచారాలు సాగుతున్నాయని వాటికి వివరణలు ఇచ్చుకోవడం వంటివి కూడా జరుగుతున్నాయి. ఈ పరిణామాలన్నీ ఒంగోలు రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయోనన్న చర్చ సాగుతోంది. తెలుగుదేశంలోని ఓ గ్రూపు కూడా బాలినేని పార్టీలోకి వస్తే లాభం జరుగుతుందనే చర్చను తెరపైకి తెచ్చారు. ఆయన్ను పార్లమెంటుకు పోటీ చేయిస్తే జిల్లాలో మంచి ఫలితాలు వస్తాయనే చర్చను ముందుకు తెచ్చారు. తాజాగా వీటిపై తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల కూడా స్పందించారు. బాలినేని ఉదంతంపైనా తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ కుటుంబం తెలుగుదేశంలో తొలి నుంచీ ఉందని, పార్టీ కోసం తాను ఉన్నామన్నారు. సంపాదన కోసం కాదన్నారు. పార్టీలోకి ఎవరు వచ్చినా దాని వ్యవహారం పార్టీ అధినేత చూసుకుంటారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తాను నడుచుకుంటానన్నారు. దామచర్ల కూడా వ్యూహాత్మకంగానే స్పందించారు. ఈ పరిణామాలు ఒంగోలు రాజకీయాల్లో సందిగ్ధతను విదితం చేస్తున్నాయి. ప్రస్తుతం రెండు పార్టీల్లో జరుగుతున్న చర్చల మేరకు అసలు మార్పులు నిజంగానే ఉంటాయా? అనేదీ ఆలోచించాలి. ప్రస్తుతం మాత్రం రాజకీయ అస్పష్టతకు దారితీసే చర్చలే సాగుతున్నాయి.

జనరల్ నోటీస్

నా క్లయింట్ చీరాల పట్టణంలోని విఠల్ నగర్ కాపురస్థుడు పల్లపు సుబ్బారావు గారి కుమారుడు అంకమ్మరావు గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ తనకు చెందిన ది 22-11-2012 గల చీరాల స.రి దస్తావేజు నంబరు 5193/2012 న గల రిజిస్టరు ఒరిజినల్ దఖలు దస్తావేజును తన ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తం తన సైకిల్ మీద చీరాలలోని ముంతావారి సెంటర్ నందు గల జిరాక్స్ షాపు వద్దకు ది 9-5-2023 న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తీసుకొని వచ్చుచుండగా దారిలో జారిపోయినవి. కావున సదర దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని నా క్లయింట్‌కు గాని తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
పుల్లెల హరిబాబు
బి.ఎ,ఎల్.ఎల్.బి, అడ్వకేటు,
కొత్తపేట,చీరాల 523157
Cell: 9948320308

పబ్లిక్ నోటీస్

ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, కనపర్తి గ్రామ పంచాయతీ కాపురస్తులు సూరిబోయిన సుబ్రమణ్యం రెడ్డి గారి కుమారుడు నరేంద్రరెడ్డి మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా పూర్వములో దిగువ షెడ్యూలు ఆస్థి నా క్లయింటుగారి తాతగారైన సూరిబోయిన రామిరెడ్డిగారికి వారి పూర్వికుల వలన సంక్రమింపబడి వారి తదనంతరం నా క్లయింటుగారి తండ్రికి వారసత్వరూపేనా సంక్రమించబడినదని తదుపరి నా క్లయింటుగారి తండ్రిగారైన సుబ్రమణ్యంరెడ్డిగారు నా క్లయింటు సోదరుడైన నాగరాజరెడ్డి గారు ఇద్దరూ కలిసి నా క్లయింటుకు, మరియు నా క్లయింటు సోదరుడైన రవికుమార్ రెడ్డి గారికి జాయింటుగా అమ్మనబ్రోలు సబ్ రిజిస్టర్‌లో రిజిస్టర్ కాబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.3025/2022 ద్వారా చెంద చేసియున్నారని తదుపరి నా క్లయింటు సోదరుడైన రవికుమార్ రెడ్డిగారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని 1/2 వంతు ఆస్థిని అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టరు కాబడిన దస్తావేజు నెం.954/2023 ద్వారా తనకు కలిగిన 1/2వ వంతు హక్కులను నా క్లయింటుకు చెందజేయడం జరిగిందని, తద్వారా నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవిస్తున్నాడు. నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని "కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్" ఒంగోలు వారి వద్ద గృహనిర్మాణం కొరకు ఋణము తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను తగు ఆస్థి గురించి గాని, హక్కులు గురించిగాని అభ్యంతరము ఉన్నయెడల లిఖితపూర్వకముగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రచురించబడిన (7) ఏడు దినములలోపు ఈ క్రింది సంతకందారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవరికీ ఎటువంటి అభ్యంతరములు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింటు దిగువ షెడ్యూలు ఆస్థిపై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గాని, ఋణదాతను గాని బద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్థి వివరములు

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, అమ్మనబ్రోలు సబ్ జిల్లా, యిలాకా నాగులుప్పలపాడు మండలం, కనపర్తి గ్రామం సదరు గ్రామ పంచాయతి ఏరియాలో సర్వే నెం.840/1 రులో సదరు గ్రామ పంచాయతి డోరు నెం.6-33-2 రుకు సమీపమున గల 193.6 చదరపు గజముల ఖాళీ స్థలముకు హద్దులు.తూర్పు: సర్కారు డొంక, దక్షిణం: సూరిబోయిన పాపిరెడ్డి గారి తాలూకు స్థలం, పడమర: సూరిబోయిన లక్ష్మారెడ్డి గారి తాలూకు స్థలం, ఉత్తరం: మన వగైరాలము జాయింటుగా రాకపోకలకు గాను వదిలిన బాట.ఈ హద్దులలోనిది 193.6 చదరపు గజముల స్థలము.

స్థలం : ఒంగోలు
తేది:16-05-2023

శ్రీ చల్లా వెంకటప్పారెడ్డి, న్యాయవాది,
24-1-19, పాత గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు, ఒంగోలు,
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9848044909,

బహిరంగ ప్రకటన

మా క్లైంట్ అయిన ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, అన్నవరం గ్రామస్తుడు కొత్తపులి అంజిరెడ్డి, తండ్రి మాలకొండయ్య మా వద్ద ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఇందు మూలకముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, అన్నవరం గ్రామస్తుడు కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి బజార్ రెడ్డి అను వ్యక్తి మాక్లయింట్ వద్ద సుమారు రూ.14,37,000/-లు రొక్కం అప్పు తీసుకొని అనేక తేదీలలో, అనేక ప్రాంసరీ నోట్లు వ్రాయించి ఇచ్చి అప్పు తీసుకొని బాకీ అయి సదరు పైకిమునకు నెల ఒకటింటికి నూటికి రూ.2/-ల చొప్పున అయ్యే అసలు ఫయిదాలు మా క్లయింట్ కు కానీ, ఆయన ఆర్డర్ పొందిన వారికి కానీ అడిగినప్పుడే చెల్లించులాగున ఒప్పుకొని ప్రాంసరీ నోట్లు వ్రాయించి ఇచ్చి ఉండి, సదరు బాకీ చెల్లించమని మా క్లయింట్ కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డిని ఎన్నిమార్లు అడిగినను పై బాకీలు చెల్లించక కాలయాపన చేయుచూ 23.12.2022 ఓవ తేదీన కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి మరణించినాడు. కొత్త పులి చంద్రశేఖర్ రెడ్డి వివాహము చేసుకొని ఉండలేదు. ఆయన తదనంతరం ఆయన వారసులైన అనగా కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి తల్లి గారైన కొత్తపులి పరమేశ్వరమ్మ, కొత్త పులి చంద్రశేఖర్ రెడ్డి సోదరి అయిన మండాది ఆదిలక్ష్మి అనువారలు కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి వారసులై ఉండి, ఆయన యావదాస్తులు ఆయన తల్లి గారు, ఆయన సోదరి స్వాధీనం చేసుకొని సర్వహక్కులతో అనుభవించు చున్నారు. కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి చనిపోయిన తరువాత మా ఆయన మా క్లయింట్ పేర వ్రాయించి ఇచ్చిన ప్రాంసరీ నోట్ లు ఆయన తల్లి గారికి, ఆయన సోదరికి చూపించి సదరు బాకీలు చెల్లించమని వారిని కోరగా అందుకు వారు సమ్మతించి కాలయాపన చేయుచుండగా, మా క్లయింట్ 02.03.2023 వ తేదీన వారికి లాయర్ నోటీసు పంపించి ఉన్నాడు. తరువాత కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి పేర గల భూములు అతని తల్లి, సోదరీలు ఇతరుల పేరుతో లాలూచి రిజిస్టర్లు చేయుటకు ప్రయత్నించగా మా క్లయింట్ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో కొన్ని ప్రాంసరీ నోట్లను బట్టి రూ.14,23,254/- లకు కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి వారసులైన కొత్తపులి పరమేశ్వరమ్మ, మండది ఆదిలక్ష్మి గార్లపై 02.03.2023వ తేదీన ఓఎస్.నెం: 82/2023న దావా దాఖలు చేసి ఐ.ఏ నెం:382/ 2023న షెడ్యూల్ ఆస్తిని ఆల్ జప్తి నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు అదే రోజు నోటీసు షెడ్యూల్ ఆస్తులపై కండీషనల్ ఆల్ జప్తి ఉత్తర్వులు ఇచ్చి, పైన తెలిపిన వారికి నోటీసులు పంపగా వారు గ్రామంలో అందుబాటులో లేరు. సదరు దావాను శ్రీ కోర్టు వారు 19.05. 2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. శ్రీ కోర్టు వారు ఇచ్చిన ఆల్ జప్తి ప్రకారం షెడ్యూల్ ఆస్తిని ఎవరి పేరును అయిన అమ్మిన యెడల అది చట్ట ప్రకారం చెల్ల నెరదు.

షెడ్యూల్

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, లక్ష్మీపురం గ్రామ యిలాక, **1వ ఐటమ్:** సర్వేనెం: 217, దాఖలా ఎ12-28 సెంట్ల భూమికి హద్దులు : **తూర్పు :** గోగినేని నారయ్య భూమి **దక్షిణం :** కొత్తపులి చంద్రశేఖర్‌రెడ్డి భూమి. **పడమర:** కొత్తపులి వెంకటరామిరెడ్డి భూమి. **ఉత్తరం :** నరసయ్య భూమి. **2వ ఐటమ్:** సర్వే నెం: 238/1 దాఖలా ఎ3-75 సెంట్ల భూమికి హద్దులు : **తూర్పు :** నరసయ్య భూమి. **దక్షిణం :** దుద్దుకుంట వెంకట రెడ్డి భూమి. **పడమర :** కొత్తపులి చంద్రశేఖర్‌రెడ్డి భూమి. **ఉత్తరం:** వద్దేనరసయ్య భూమి. ప్రకాశం జిల్లా పొదిలి మండలం అన్నవరం గ్రామ యిలాకా 3వ ఐటమ్ సర్వేనెంబర్ 36/6 దాఖలా ఎ.0-77 సెంట్ల భూమికి హద్దులు: **తూర్పు :** కొత్తపులి చిన్నపురెడ్డి భూమి. **దక్షిణం :** కొత్తపులి పెద్దకోటయ్య భూమి. **పడమర :** కొత్తపులి అంకిరెడ్డి భూమి. **ఉత్తరం :** దుద్దుకుంట నాగయ్య భూమి.

పొదిలి
తేది :16.05.2023

ఇట్లు
ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ.,బి.ఎల్.,
అడ్వకేట్, పొదిలి & దర్శి,ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059.

రోడ్డు ప్రమాదంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే

కందులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం/మార్కాపురం

మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్ర గాయాలపాలై హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయం తప్పింది. వివరాల ప్రకారం.. కందుల నారాయణరెడ్డి తన వాహనంలో డ్రైవర్‌తో కలిసి హైదరాబాదు బయలుదేరారు. మంగళవారం రాత్రి 1.45 నిమిషాల సమయంలో వాహనం అదుపు తప్పి యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి మలుపు వద్ద ప్రమాదానికి గురైంది. వాహనం నుజ్జు నుజ్జయింది. నారాయణరెడ్డికి కాలు విరగడంతో పాటు రెండు భుజాల ఎముకలు విరిగాయి. ఆ సమయంలో కారు డ్రైవర్‌తో పాటు నారాయణరెడ్డి ఒక్కరే వాహనంలో ఉన్నారు. విషయం తెలుసుకున్న యర్రగొండపాలెం టిడిపి నాయకులు నారాయణరెడ్డిని యర్రగొండపాలెంలోని మమత సుబ్బారెడ్డి వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని యశోద వైద్యశాలకు తరలించారు. అక్కడ ఆయనకు అవసరమైన ఆపరేషన్లు చేసి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నారాయణరెడ్డిని ఫోన్‌లో పరామర్శించారు. అక్కడి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించాలని కోరారు. విషయం తెలుసుకున్న మార్కాపురం, యర్రగొండపాలెం టిడిపి నాయకులు నారాయణరెడ్డిని పరామర్శించేందుకు హుటాహుటిన హైదరాబాదు తరలివెళ్లారు.

ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

ఆందోళనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు

టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారని తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వేకువ జామున వందలాదిగా ప్రమాద స్థలానికి చేరుకున్నారు. కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆ పార్టీ నాయకులు త్రిపురాంతకేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి ముఖ్య నాయకులు కూడా కందుల నారాయణరెడ్డితో పాటు హైదరాబాద్ చేరుకున్నారు.

నారాయణరెడ్డితో మాట్లాడిన చంద్రబాబు

కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించారు. కందుల నారాయణరెడ్డితో పాటు కుటుంబీకులతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. తాను వైద్యశాలకు వచ్చి కందులను స్వయంగా పరామర్శిస్తానని చెప్పారు. కందుల నారాయణరెడ్డి ప్రజల కోసం కష్టపడే వ్యక్తి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కందుల నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరా తీశారు. ఫోన్‌లో కందులతో మాట్లాడారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు కూడా ఫోన్‌లో కందులను పరామర్శించారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఆ పార్టీకి చెందిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆ పార్టీ ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలంతా కందులను ఫోన్‌లో పరామర్శించారు.

శస్త్ర చికిత్స అనంతరం చంద్రబాబు పరామర్శ?

తీవ్రంగా గాయపడిన మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి హైదరాబాద్‌లోని యశోద వైద్యశాలలో శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. శస్త్ర చికిత్సలు పూర్తయిన తరువాత వార్డుకు మార్చిన తరువాత మాజీ సిఎం చంద్రబాబునాయుడు పరామర్శించేందుకు వెళతారని తెలిసింది. మంగళవారం నాడే కందులను పరామర్శించేందుకు బయలుదేరుతుండగా శస్త్ర చికిత్సల నిమిత్తం థియేటర్‌లోకి తీసుకెళుతున్నట్లు వైద్యశాల ప్రతినిధులు సమాచారం ఇవ్వడంతో పరామర్శను చంద్రబాబు వాయిదా వేసుకున్నట్లు తెలిసింది.

లారీని ఢీకొన్న కారు.. ఒకరు మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

మహిళ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఆగి ఉన్న లారీని ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన మేదరమెట్ల హైవేలో మంగళవారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. టూ వీలర్ బండిని గుద్ది దానిని తప్పించబోయే క్రమంలో ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో కారులో ఉన్న నాయి కేట్ సీమ (34) అక్కడికక్కడే మృతి చెందింది. వీరు తమ చెల్లి పెళ్లికి పూనే వెళ్లి అనంతరం ఆ కారులో నలుగురు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సీమ మృతి చెందడంతో ఆమె భర్త, ఇద్దరు పిల్లలు మిగిలారు. ఉద్యోగరీత్యా చెన్నై వెళుతున్న సందర్భంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. మేదరమెట్ల వచ్చేసరికి ముందు వెళ్తున్న బండిని గుద్ది దానిని తప్పించబోయి పక్కన ఆగి ఉన్న లారీని వెనుక భాగంలో ఢీకొంది. మేదరమెట్ల ఎస్ఐ నాగ శివారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హుండీ పగలగొట్టిన దొంగలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

శింగరాయకొండ మండలం కలికివాయి జాతీయ రహదారి మీద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఉన్న హుండీని మంగళవారం తెల్లవారుజామున హుండీని పగలగొట్టినట్లు నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల కాలంలో హుండీని తీయలేదని, దాన్లో సుమారు రూ.20 వేలకు పైగా డబ్బులు ఉంటాయని తెలిపారు. ఈ విషయంపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోటాపోటీగా టి-20 క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏలూరి యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి టి-20 క్రికెట్ పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. మంగళవారం ఉదయం జరిగిన పోటీలో తిరుపతి-హైదరాబాదు జట్లు తలపడ్డాయి. తిరుపతి జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. హైదరాబాదు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 127 సాధించారు. చరణ్ 39 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్ ఎంచుకున్న తిరుపతి జట్టు 18.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని సాధించి విజేతగా నిలిచారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధరణి కుమార్ నాయుడు కైవసం చేసుకున్నాడు. దీంతో సెమీ ఫైనల్‌కు తిరుపతి జట్టు చేరుకుంది. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తులసి శ్రీనివాసరావు, మామిడిపాక హరిప్రసాద్, చింపయ్య, షేక్ షంషుద్దీన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా పార్క్, చీరాల ఓడరేవు ఫిషింగ్ హార్బర్‌కు సీఎం శంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్

ఆక్వా పార్క్, చీరాల వాడరేవు ఫిషింగ్ హార్బర్‌కు

సిఎం శంకుస్థాపన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని దిండి గ్రామంలో 280 ఎకరాల ప్రభుత్వ భూమిలో రూ.185 కోట్లు వ్యయంతో నిర్మించబోతున్న ఆక్వా పార్క్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. దీని ద్వారా రూ.21 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని తెలిపారు. రూ.417 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న చీరాల ఓడరేవు ఫిషింగ్ హార్బర్ సీఎం శంకుస్థాపన చేశారు. సముద్రంపై వేటకు వెళ్లే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,767.48 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు సిఎం వైఎస్ జగన్ ఈ సందర్భంగా చెప్పారు. మత్స్య ఎగుమతులకు మరింత ఊతమిస్తూ ఈ 4 ఏళ్లలోనే సుమారు రూ.16,000 కోట్ల వ్యయంతో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి, తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. అర్హత, నైపుణ్యం గల మానవ వనరులను తయారు చేసేందుకు, తద్వారా మన వాళ్లకు మెరుగైన ఫిషింగ్ చేసుకునే పరిజ్ఞానం పెరిగేలా పశ్చిమ గోదావరి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ విశ్వవిద్యాలయం, ఆర్బీకేలలో ఫిషరీస్ అసిస్టెంట్స్ నియామకం.. మత్స్యకారులు, మత్స్య రైతులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణ, నాణ్యమైన సీడ్, ఫీడ్ సప్లిమెంట్స్, మందులు, వలలు, ఇతర ఇన్‌పుట్స్ కూడా ఆర్ బీకేల ద్వారా సరఫరా చేస్తూ మత్స్య సాగుబడి కేంద్రాల ద్వారా ఆక్వా రైతులకు విస్తరణ సేవలు, పంట సలహాలు ఇస్తున్నట్లు సిఎం జగన్ చెప్పారు.

పోలీసుల అదుపులో గంజాయి అమ్మకందారులు

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని చతుకుపాడు గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చతుకుపాడు గ్రామంలో ఇరువురు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్లు స్థానికుల నుంచి పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు జరుగుమల్లి ఇన్‌ఛార్జి ఎస్ఐ ఖాదర్‌బాషా పలువురు సిబ్బంది కలిసి, గంజాయి అమ్ముతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు ఒక కేజీ వరకు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తదుపరి వారిని విచారణ నిమిత్తం టంగుటూరు పోలీసు స్టేషనుకు తరలించినట్లు సమాచారం. ఈ విషయమై ఒంగోలు డిఎస్‌పి నారాయణ స్వామి టంగుటూరు పోలీసు స్టేషనుకు వచ్చారు. అదుపులోకి తీసుకున్న గంజాయి అమ్మకందారుల నుంచి లోతుగా విచారించి వారి నుంచి మరింత సమాచారం రాబట్టనున్నారు. వీరితో పాటు ఇంకెవరు ఉన్నారు? ఏ స్థాయిలో గంజాయి వుంటుందనే అలోచనతో వాటి మూలాలు వెతుకుతున్నట్లు సమాచారం.

19న రావినూతలలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిసపాడు మండలం రావినూతలలోని షిరిడి సాయిబాబా దేవస్థానం వద్ద ఈ నెల 19వ తేదీ శుక్రవారం నాడు కిమ్స్ హాస్పటల్, ఒంగోలు వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య శిబిర సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు, మరియు అద్దంకి ఏరియా పిఆర్‌ఓ పి కాలేషావలి తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ బైపనేని రామాంజనేయులు రోగులను పరీక్షించి వారికి ఉచితంగా షుగర్, బిపి, ఈసిజి పరీక్షలు నిర్వహించి ఒక వారం రోజులకు సరిపడా మందులను కూడా ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని రావినూతల గ్రామ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న చేను దగ్ధం

ప్రజాశక్తి-పంగులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, మొక్కజొన్న చేను దగ్ధమైన సంఘటన మండలంలోని జనకవరం గ్రామంలో మంగళవారం జరిగింది. మండలంలోని జనకవరం గ్రామ పరిధిలో గల, తలపనేని ఆదిశేషయ్య, బోరుగడ్డ అక్కయ్యకు చెందిన మొక్కజొన్న పొలాలకుపైగా విద్యుత్తు లైన్ వెళుతుంది. పొలంలో మొక్కజొన్న పంట పండి కోతదశకు వచ్చింది. అయితే మొక్కజొన్న పొలంపై ఉన్న విద్యుత్ తీగల జాయింట్ వద్ద, మంగళవారం ఉదయం మంటలు రావడంతో, ఆ మంటలు మొక్కజొన్న పైకి అంటుకొని మొక్కజొన్న పొలం మొత్తం దగ్ధమైంది. పైరు మొత్తం దగ్ధమై మొక్కజొన్న కండెలు కూడా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో తలపనేని ఆదిశేషయ్యకు చెందిన ఒక ఎకరం, బోరుగడ్డ అక్కయ్యకు చెందిన 40 సెంట్లు, ఉన్న మొక్కజొన్న మొత్తం ఎకరా 40 సెంట్లు మొక్కజొన్న దగ్ధమైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. లక్ష రూపాయలు మేర నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. దగ్ధమైన మొక్కజొన్న పొలాన్ని వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డితో పాటు వైసిపి నాయకులు తలపనేని ఆంజనేయులు, గుర్రం దేవేంద్ర, పలువురు రైతులు పరిశీలించారు.

దుకాణాల కూల్చివేతపై కేసు నమోదు

ప్రజాశక్తి-కంభం రూరల్

ఇటీవల కంభం బస్టాండ్‌లో కోట్లాది విలువ చేసే రెండు దుకాణాలను రాత్రికి రాత్రి పడగొట్టిన విషయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. భవనం ఓనరు ఉస్మాన్ బియాబానికి నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉండగా ఇద్దరే విక్రయించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై దుకాణం యజమాని జిలాని బియాబాని పోలీసులకు ఫిర్యాదు చేయగా కంభం సిఐ ఎం రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో కంభం ఎస్ఐ వి నాగమల్లేశ్వరరావు ఇరుపక్షాల నుంచి సదరు భూమికి సంబంధించిన పత్రాలను తెప్పించి విచారణ జరిపారు. దుకాణాలను పడగొట్టిన వారిపై విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కంభం ఎస్ఐ జి నాగమల్లేశ్వరరావు, వీఆర్వో అనూష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన పూరిళ్లు

సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం త్రిపురాపురం గ్రామంలో మహేష్ అనే వ్యక్తికి చెందిన పూరింట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు అగ్నికి ఆహుతి అయింది. ఇంట్లో ఉన్న రూ.80 వేల కరెన్సీ నోట్లు, రెండు తులాల బంగారం మంటల్లో కాలిపోయాయి. ఇంటి పక్కనే పశువుల కోసం ఉంచిన అంజనేయులు అనే రైతుకు చెందిన గడ్డి వాము కూడా ఈ మంటల్లో కాలిపోయింది. సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు మహేష్ తెలిపాడు.

మత్స్యకారులకు మేలు చేస్తాం

ఆక్వా, మత్స్యకార రంగాలకు మంచి జరిగేలా పలు పనులకు శ్రీకారం: సిఎం జగన్ ● 1,23,519 కుటుంబాల ఖాతాల్లోకి రూ.123.52 కోట్లు జమ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆక్వా, మత్స్యకార రంగాలకు మేలు జరిగేలా పలు పనులకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో మత్స్యకార భరోసా సాయాన్ని జమ చేశారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేల చొప్పున మొత్తం 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భరోసా కింద రూ.123.52 కోట్లతో పాటు ఓఎన్‌జీసీ పైపులైన్ ఏర్పాటుతో జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది మత్స్యకారులకు కూడా రూ.108 కోట్ల ఆర్థిక సాయాన్ని సీఎం జమ చేశారు. ఇప్పటి వరకు రూ.538 కోట్ల సాయం అందజేసినట్లు ఈ సందర్భంగా సిఎం చెప్పారు. తాము ఇస్తున్న పథకాల ద్వారా లబ్ధిదారుల సంఖ్య 55 శాతం పెరిగిందని, గత ప్రభుత్వం కంటే నాలుగు రెట్లు ఎక్కువగా తమ ప్రభుత్వం ఖర్చు చేస్తోందని అన్నారు. గతంలో డీజిల్‌పై రూ.6 ఇస్తే తాము ఇప్పుడు రూ.9 ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. వేట సమయంలో చనిపోయిన మత్స్యకారులకు రూ.10 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. గతంలో 1100 బోట్లకు సబ్సిడీ ఇస్తే ఇప్పుడు 20 వేల బోట్లకు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అరకొర సాయం అందేదని, గత ప్రభుత్వంలో ముష్టి వేసినట్లు రూ.4 వేలు కొంత మందికే ఇచ్చేవారని, చంద్రబాబు ఐదేళ్లలో ఇచ్చింది కేవలం రూ.104 కోట్లు మాత్రమేనని గత ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. చంద్రబాబు పెట్టిన రూ.451 కోట్లతో కలిపి రూ.2,792 కోట్లు విద్యుత్ సబ్సిడీ చెల్లించినట్లు తెలిపారు. గోదావరి జిల్లాలో ఫిషరీష్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, మత్స్యకారుల వలసలు లేకుండా కొత్తగా 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టులను నిర్మిస్తున్మామని పేర్కొన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే ఇచ్చామని తెలిపారు. గతంలో పాలనచేసిన వారు, ఆ పాలకులకు మద్దతు ఇస్తున్న వారు పేదవారికి మంచి జరుగుతుంటే తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్, శాసనమండలి సభ్యులు పోతుల సునీత, శాసనసభ సభ్యులు, కోన రఘుపతి, మేకతోటి సుచరిత, కరణం బలరాం కృష్ణమూర్తి, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిషత్ చైర్ పర్సన్‌లు బూచేపల్లి వెంకాయమ్మ, హెన్రీ క్రిస్టీనా, ప్రజా ప్రతినిధులకు, అతిథులు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారులతో సిఎం జగన్

విద్యార్థి జయంత్‌ను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్

'విశ్వభారతి' విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-అద్దంకి

ఇంటర్ ఫలితాల్లో అద్దంకి పట్టణంలో ప్రథమ స్థానం సాధించిన విశ్వభారతి జూనియర్ కళాశాల విద్యార్థి జయంత్‌ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాగులూరి శివరామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని విశ్వభారతి జూనియర్ కళాశాల విద్యార్థులకు చక్కటి ఆలంబనగా నిలిచిందని అన్నారు. మంగళవారం ఇంటర్ ద్వితీయ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పొన్నలూరు జయంత్ రీవాల్యుయేషన్ ఫలితాలలో మరో రెండు మార్కులు కలిసి 1000కి 989 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి జయంత్‌ను ప్రిన్సిపాల్, డైరెక్టర్లు ఆదినారాయణ, శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

సిసి కెమెరాల ద్వారా బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ప్రశాంతంగా ముగిసిన సిఎం పర్యటన

ప్రజాశక్తి-నిజాంపట్నం: పటిష్ట బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిజాంపట్నం పర్యటన ప్రశాంతంగా ముగిసింది. గుంటూరు రేంజ్ ఐజి జి పాలరాజు పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలీస్ అధికారులకు తగిన సూచనలు ఇస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బందోబస్తును పర్యవేక్షించారు. సమయపాలన, నిబద్ధతతో పోలీస్ అధికారులు, సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించడం వల్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బాపట్ల జిల్లా పర్యటనలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించామని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ బందోబస్తు విధులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ హెలిపాడ్ ప్రాంతం నుంచి సభాస్థలి వరకు, పార్కింగ్ ప్రదేశాలలో కూడా అనుభవం ఉన్న పోలీసు ఉన్నతాధికారులతో సెక్టార్లు వారీగా విభజించి ప్రతి సెక్టార్‌లోని అధికారి ఇతర సెక్టార్‌లోని అధికారులతో సమన్వయంతో పని చేసేవిధంగా చర్యలు తీసుకున్నారు. సీసీ కెమెరాల వ్యవస్థను ప్రతిష్టంగా ఏర్పాటు చేసి వాటి ద్వారా గ్యాలరీలు, సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని, హెలిపాడ్, పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సీఎం పర్యటన విజయవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు భద్రత ఏర్పాటు చేశామని, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగింపు వరకు గుంటూరు రేంజ్ ఐజి దగ్గరుండి పర్యవేక్షించారని తెలిపారు.

దాతలకు వేగేశన కృతజ్ఞతలు

ప్రజాశక్తి-బాపట్ల

నిరుపేదల ఆకలి తీర్చాలనే సంకల్పంతో బాపట్లలో ఆరంభించిన అన్న క్యాంటీన్ నిర్వహణకు సహకరించేందుకు ముందుకొస్తున్న దాతలకు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బాపట్లలో అన్న క్యాంటీన్ 198వ రోజుకు చేరింది. తాజాగా బాపట్లకు చెందిన అన్నాప్రగడ లింగమ్మ భర్త వెంకట్రావు (కారుమంచి కరణం) 18వ వర్ధంతి సందర్భంగా కుమారుడు హనుమంతరావు-శివకుమారి సహకారంతో 350 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగస్వాములై తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్రవర్మ ధన్యవాదాలు తెలిపారు.

సిపిఎం నాయకులు

బిఎల్‌కె ప్రసాద్‌కు మాతృ వియోగం

బోయపాటి వెర్రెమ్మ (ఫైల్)

ప్రజాశక్తి-కొల్లూరు: బాపట్ల జిల్లా కొల్లూరు మండలం కిష్కిందపాలెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బిఎల్‌కె ప్రసాద్ తల్లి బోయపాటి వెర్రెమ్మ (100) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. కమ్యూనిస్టు పార్టీ అంటే నిరంతరం ఇష్టపడేవారు. గతంలో ఎమర్జెన్సీ రోజుల్లో అనేక మంది కమ్యూనిస్టు నాయకులకు ఆమె ఆశ్రయం కల్పించి భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఆనాటి సిపిఎం సీనియర్ నాయకులు మోటూరు హనుమంతరావు, కొరటాల సత్యనారాయణ ఆ ఇల్లు కేంద్రంగా ఉద్యమాలకు రూపకల్పన చేసేవారు ఈనాటి తరం నాయకులు కూడా అనేకమంది ఆ ఇంటి కేంద్రంగానే కార్యక్రమాలు సాగిస్తున్నారు. బోయపాటి వెర్రెమ్మ మృతిపట్ల సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. సంతాపం తెలిపినవారిలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి, జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ తదితరులున్నారు.

గుండె దడకు చికిత్స పొందుతున్నవారితో వైద్యులు

గుండె దడకు అత్యాధునిక వైద్యం

ప్రజాశక్తి-ఒంగోలు

గుండె దడతో బాధపడుతున్న వారికి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో అత్యాధునిక చికిత్స అందిస్తున్నట్లు కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుండె దడ సమస్యతో బాధపడుతున్న వారికి ఎలక్ట్రోఫిజియాలజీని అధ్యయనం చేయడం ద్వారా గుండెలో ఏర్పడిన సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అక్కడ రేడియో ఫ్రిక్వెన్సీ అబలేషన్ ప్రక్రియ ద్వారా శాశ్వతంగా గుండెదడను నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లా వాసులకు గుండె దడకు అత్యంత ఆధునిక చికిత్సను అందుబాటులోకి తీసుకొచ్చిన కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి గిరినాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె అంకిరెడ్డిలకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి శ్రీహరిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



బోటు ఓనర్సు అసోసియేషన్‌కు చెక్కు అందజేస్తున్న సిఎం జగన్

మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు: కలెక్టర్

ప్రజాశక్తి-నిజాంపట్నం, బాపట్ల జిల్లా

మత్స్యకారుల బతుకుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతూ కొండంత భరోసాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చెప్పారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులకు నగదు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిజాంపట్నంలో జయప్రదం అయ్యింది. మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ సమయంలో వరుసగా ఐదో ఏడాది నగదు పంపిణీ కార్యక్రమాన్ని నిజాంపట్నంలో నిర్వహించారు. అశేష జనవాహిని కరతాళ ధ్వనుల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఆక్వా సాగుకు ప్రాధాన్యం ఉండటంతో మరింత అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో సమీకృత ఆక్వా పార్క్ నిర్మాణం కోసం రూ.88.08 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నిజాంపట్నంలో కొత్త ఫిషింగ్ హార్బర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట నిషేధం వలన జీవనోపాధి కోల్పోతున్న మత్స్యకారులకు ఉపాధి కల్పించేలా ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ.10 వేల చొప్పున సహాయం అందిస్తుందన్నారు. బృహత్తరమైన వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా మన బాపట్ల జిల్లా నిజాంపట్నంలో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. జిల్లాలో 12,060 మంది లబ్ధిదారులకు రూ.12.06 కోట్లు వేట విరామ నగదు విడుదలైందన్నారు. జిల్లాలో రూ.902 కోట్లతో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ ఫేజ్-2, వాడరేవులో ఫిషింగ్ హార్బర్లు మంజూరయ్యాయన్నారు. మత్స్యకార పింఛన్ పథకం కింద 50 ఏళ్ల వయస్సు దాటిన 4,400 మంది మత్స్యకారులకు నెలకు రూ.2,750 చొప్పున పింఛన్ ఇస్తున్నామన్నారు. ఆక్వా జోన్ రీ సర్వే చేయడంతో 2,620 విద్యుత్ కనెక్షన్లకు ఆక్వా రైతులు విద్యుత్ రాయితీ పొందుతున్నారని అన్నారు. సముద్రంలో వేట సాగించే 2,662 యాంత్రిక, మర పడవలకు రూ.3.24 కోట్లు ఆయిల్ సబ్సిడీ పంపిణీ చేశామన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా జ్ఞాపికను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, శాసనమండలి సభ్యులు పోతుల సునీత, శాసనసభ్యులు, కోన రఘుపతి, మేకతోటి సుచరిత, కరణం బలరామ కృష్ణమూర్తి, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిషత్ చైర్ పర్సన్‌లు బూచేపల్లి వెంకాయమ్మ, హెన్రీ క్రిస్టీనా, ప్రజా ప్రతినిధులు, అతిథులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. యర్రగొండపాలెం -3 సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు విని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డు వారీగా చేకూరిన లబ్ధిని తెలియజేసే బ్రోచర్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అంద జేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కొత్తగా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. సంక్షేమ పథకాలు అందని వారుంటే జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో భాగంగా 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్‌పి కోఆప్షన్ మెంబర్ సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కోకన్వీనర్ షేక్ ఖాసింబాషా, పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, డిఎల్‌డిఒ సాయికుమార్, ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు, ఇన్‌ఛార్జి తహశీల్దారు దాసు, పిఆర్ డిఇ సుబ్బారెడ్డి, విద్యుత్ ఎఇ తలపాటి అల్లూరయ్య, హౌసింగ్ ఎఇ అంజిరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న మంత్రి సురేష్

పొదిలి : పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. పొదిలి మండలం ఆముదాలపల్లి పంచాయతీ పరిధిలోని రాములవీడు గ్రామంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమానికి దోహదపడే విధంగా రైతులకు భరోసా కేంద్రాలు, వైద్యం కోసం విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదల సొంత ఇంటి కల సాకారం చేసేందుకు జగనన్న కాలనీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజుపాలెం వాసులు, నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చిరువల్లి శ్రీనివాసులు, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కొత్తపులి బ్రహ్మారెడ్డి, గూడూరివినోద్ కుమార్, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ నాయకులు శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీలో డ్రైనేజీలు పటిష్టంగా నిర్మిస్తున్నట్లు సర్పంచి తాటిపర్తి వనజ తెలిపారు. శింగరాయకొండలోని 1,2,3,4 సచివాలయాల పరిధిలో రూ.75 లక్షలతో డ్రైనేజీ నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో ఈ పాటికే మురుగు కాలువల వ్యవస్థను మెరుగుపరిచామని, ఇప్పుడు నిర్మిస్తున్న ఈ కాలువలు ద్వారా గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఇంకా పటిష్ఠం అవుతుందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీని మురుగు రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆర్. సైదులు, వార్డు సభ్యులు షేక్ కరీం, గంజి సుబ్బారావు, పడిదపు రవికుమార్, వలేటి రవి, శంకర్ రెడ్డి, సచివాలయాల సెక్రటరీలు వెంకటేశ్వర్లు, సుశీల, సంజీవ రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు హరిత, రమ్య, శిల్ప, అన్నం సాయి, వెంకటరావు చౌదరి, రాజు వెంకటేశ్వర రెడ్డి(స్వాములు), డివి. సుబ్బారావు, షేక్ మహమ్మద్ బాషా, ఫిరోజ్, జాన్ కిషోర్ , సవలం కోటేశ్వరరావు, గొడపేరు అనిల్,చెవురి కోటేశ్వర రావు, ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

శంకుస్థాపనలో సర్పంచి తాటిపర్తి వనజ

విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - గిద్దలూరు

స్థానిక అనూష పబ్లిక్ స్కూల్లో చదివిన షేక్ హసన్ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 581 మార్కులు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన హసన్‌కు స్కూల్ డైరెక్టర్ నాగభూషణం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం హసన్‌ను స్కూల్ డైరెక్టర్, చిన్ని సంస్థ అధ్యక్షులు మాగులూరి శ్రీకాంత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు, తల్లి తండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

హసన్‌ను సన్మానిస్తున్న డైరెక్టర్ నాగభూషణం

పనులు చేయక పోతే బతిమిలాడొద్దు..

మెమోలు ఇవ్వండి : డిఇఒ

ప్రజాశక్తి -శింగరాయకొండ

ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించక పోతే బతిమిలాడొద్దని, అవసరమైతే మెమోలు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ తెలిపారు. శింగరాయ కొండ మండలంలో మంగళవారం ఆయన పర్యటించారు. తొలుత ప్రభుత్వ హైస్కూలును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం జగనన్న విద్యా కానుక కిట్లను పరిశీలించారు. పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తుంటాయని ఎప్పటికప్పుడు వాటిని తీసుకోవాలని సూచించారు. నాడు-నేడు పనులను పరిశీలించారు. రెండో విడత నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కొందరు ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సహకారం అందించడం లేదని ఎంఇఒ అధికారి శివన్నారాయణ జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన డిఇఒ ఎవరిని బతిమిలాడాల్సిన అవసరం లేదని, వారి కేటాయించిన పనులు సక్రమంగా చేయకపోతే మెమోలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అనంతరం పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బాలిరెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న పనులను నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించి ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ శివన్నారాయణ, ప్రధానోపాధ్యాయులు హరేరామ, అగ్రేబోయిన రాంబాబు, పూర్ణచంద్రరావు ,రవిచంద్ర, సిపి ఆర్‌పిలు వంశీ, ప్రమీల, లలిత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలను పరిశీలిస్తున్న డిఇఒ

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రాజేష్ చౌదరి తెలిపారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చదువులో రాణించాలన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కెవికె ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రియాంక శాశ్రీ విశ్వనాథ్, సుచరత్, దేవార్షిగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజేష్ చౌదరి

ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో ఉద్యోగాలు, రిలీఫ్ ఇవ్వాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగాలు, రిలీఫ్ మంజూరు చేయకుండా ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించడం ఎందుకని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ దినేష్ కుమార్‌ను కలిసి ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో ఉద్యోగాలు ఇవ్వకుండా ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మీటింగులు ఎందుకు అని కలెక్టర్ ను నీలం ప్రశ్నించారు కలెక్టరేట్లో సుమారు 10 హత్య అత్యాచార,. బలవన్మరణం కేసుల్లో ఉద్యోగాలు ఇవ్వాల్సిఉందన్నారు. తాళ్లూరు మండలం ప్రొద్దుటూరుకు చెందిన మంద సామేలు హత్య కేసులో అతని భార్య మంద పుష్పకు ఉద్యోగం ఇచ్చి కూడా నిబంధనల పేరుతో కొర్రీలు వేసి రూల్స్ పేరుతో మూడేళ్లుగా వేధిస్తున్నారని తెలిపారు. ఒంగోలుకు చెందిన మిట్ట గౌతం కుమార్‌కు అటెండర్ ఉద్యోగం ఇచ్చి కూడా క్లారిఫికేషన్ పేరుతో గవర్నమెంట్ కు రాసి క్లారిఫికేషన్ వచ్చినా రెండు సంవత్సరాలు నుంచి ఉద్యోగం ఇవ్వకుండా మనువాదం ప్రదర్శిస్తున్నారన్నారు. సిఎస్‌పురం మండలంలో హత్యకు గురైన దాసరి వెంకటరమణ కుమారుడికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వకుండా ఖాళీలు లేవు అని కలెక్టరేట్ ఉద్యోగులు అంటున్నారు. 2015లో దర్శి మండలం పోతవరంలో బలవన్మరణానికి పాలుపడిన కోట పేరయ్య భార్య సునీతకు ఎనిమిదేళ్లయిన తహశీల్దారు రిపోర్టు సక్రంగా లేదని రిలీఫ్ ఇవ్వలేదన్నారు. ఒకటిన్నర సంవత్సరం క్రితం ఒంగోలు లో హత్యకు గురైన కోడూరు శాంతి మరియు చీమకుర్తిలో హత్యకు గురైన దేవరకొండ రత్నమ్మ రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ ఫైల్ డిఆర్‌ఓ వద్ద నుండి కలెక్టర్ వద్దకు చేరలేదన్నారు. హత్యాచార బాధితులకు కూడా రిలీఫ్‌లు, ఉద్యోగాలు ఫైల్స్ కలెక్టరేట్ నత్తనడక నడుస్తున్నా యన్నారు. దీంతో స్పందించిన కలెక్టర్ దినేష్ కుమార్ డిఆర్‌ఒ శ్రీలతను పిలిపించి మూడేళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న మంద పుష్పకు అటెండర్ ఉద్యోగం మంజూరు చేశారన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వివిధ సంఘాల నాయకులు సజన్ మాదిగ చప్పిడి వెంగళరావు,దారా అంజయ్య ఉన్నారు

మాట్లాడుతున్న పువ్వాడి వెంకటేశ్వర్లు

టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : పువ్వాడి

పామూరు : రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బొల్లా నరసింహారావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో షేక్ రహంతుల్లా అధ్యక్షతన మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి ఆధ్వర్యంలో పామూరులో నిర్వహించిన పాదయాత్రను జయప్రదం చేసేందుకు కృషి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాలపర్తి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, ప్రసాద్‌రెడ్డి, అడుసుమల్లి నరసింహారావు, రమణయ్య, పి. రామా రావు, హుస్సేన్‌రావు యాదవ్ పాల్గొన్నారు.

22 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు : స్థానిక కొండెపి రోడ్డులోని పొగాకు బోర్డులో వేలం ప్రక్రియ ప్రారంభం నాటి నుంచి కిలో పొగాకు ధర రూ.60 గా ఉన్న లోగ్రేడ్ పొగాకు ధర మంగళవారం రూ.168లకు పెరిగింది. బోర్డు పరిధిలోని తూర్పు నాయుడుపాలెం, కాకుటూరువారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,075 బేళ్లు మంగళవారం అమ్మకానికి తేగా 1,053 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధకారణాలతో 22 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.168 పలికినట్లు నిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-టంగుటూరు

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా జీవించవచ్చునని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఒ డిఎన్. వెంకటేశులు తెలిపారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వ్యాప్తి ద్వారా వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధుల నివారణ పై ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. మురుగు కాలువల్లో చెత్తాచెదారం నిల్వలు, ప్లాస్టిక్ వస్తువులు, ఖాళీ కొబ్బరి బోండాలు, పనికిరాని కుండలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోని వడ్డెపాలెంలో సిహెచ్ఒ వెంకటేశులు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి కామేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది అనురాధ, రంజాన్ బి, నాగూర్ బి, నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **శింగరాయకొండ** : జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్యకష్ణ మాట్లాడుతూ డెంగీ వ్యాధి ఈడీస్ దోమల వల్ల వస్తుందని తెలిపారు. నీరు నిల్వ ఉన్న రోళ్లు, పూల కుండీలు కూలర్లు మూతలు లేని సెప్టిక్ ట్యాంకుల్లో దోమలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల, డాక్టర్ వంశీధర్, డాక్టర్ లీనా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సోమేశ్వరరావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్ అలీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **గిద్దలూరు :** వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తరిమికొడదామని మున్సిపల్ కమిషనర్ వై.రామకష్ణయ్య తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా డెంగీ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ గాంధీ సెంటర్, కోటగడ్డ వీధి,

టంగుటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

పోలీస్ స్టేషన్ మీదుగా పెద్దమార్కెట్ వరకూ సాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామకష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మురుగునీరు, నిల్వనీరు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ టపావలి, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు డాక్టర్ భార్గవ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రంగనాయకులు, రమేష్, సుబ్రహ్మణ్యం సచివాలయ, శానిటరీ. ఆశా వర్కలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు. **దొనకొండ:** మండల పరిధిలోని పెదన్నపాలెం సచివాలయం పరిధిలోని జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం కృష్ణ కుమారి డెంగీ వ్యాధి దోమల వల్ల వస్తుందన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా జీవించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మిండాల మంగమ్మ నాగయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎం. వేములపాడులో ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ ఎం.అరుణకుమారి,

శింగరాయకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

హెచ్‌వి షేక్ మస్తాన్‌బి,ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాసులు, సచివాలయం సామాజిక ఆరోగ్య అధికారి రవీంద్ర బాబు, ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు. ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు. **మద్దిపాడు :** జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మద్దిపాడు గ్రామీణ వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జగదీష్‌బాబు ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కుష్ఠువ్యాధి నియంత్రణ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పేదలకు మెరుగైన వైద్యం ప్రభుత్వం ప్రవేశపెట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, దొడ్డవరప్పాడు సర్పంచి బెజవాడ రాము, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు **పొదిలి :** పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ పి. శ్రీకష్ణ తెలిపారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే కీటక జనిత వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి రాజశేఖర్, ఉప్పలపాడు ప్రాథమిక ఆర్యోగం కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మా, ఆరోగ్య సిబ్బంది పి.బ్రహ్మానందం, ఎన్.శ్రీనివాస్ రెడ్డి, జె.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న బాలాజీ నాయక్

విత్తన దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాల కులు డి.బాలాజీ నాయక్, రాచర్ల ఎఒ షేక్ అబ్దుల్ రఫీక్ రాచర్ల, అనుములపల్లి గ్రామాల్లోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్ రిజిస్టర్లు ,బిల్ బుక్స్ తదితర పత్రాలను పరిశీలించారు. రైతులకు విక్రయించిన విత్త నాలు, ఎరువులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టరు అప్డేట్ చేయాలని ఆదేశించారు. సరైన పత్రాలు లేకుండా విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరైన పత్రాలులేని రూ.24 వేల విలువైప పత్తి విత్తనాలకు అమ్మకాలు నిలుపుదల చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

ఐటిడిఎ శ్రీశైలం ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలో నిర్వహిస్తున్న మినీ గురుకులంలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరు తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు పి.అంజమ్మ మంగళవారం తెలిపారు. గిరిజన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒకటో తరగతిలో 30, రెండో తరగతిలో 18, మూడో తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. సంవత్సర ఆదాయం రూ. లక్ష దాటని గిరిజనులు తమ పిల్లలను పాఠశాలలో చేర్చేందుకు ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9491060947 సెల్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు. **పెద్దదోర్నాల :** పెద్దదోర్నాలలోని ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి మూడో తరగతిలో 40 సీట్లు, నాల్గో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్లను గిరిజన విద్యార్థులచే భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపల్ నాగశేషారావు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివ రాలకు 9441334392 సెల్ నంబరులో సంప్రదించాలన్నారు.

శేషమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

ముక్కు శేషమ్మకు 'ఉగ్ర' నివాళి

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లె గ్రామ మాజీ సర్పంచి ముక్కు తిరుపతిరెడ్డి సతీమణి శేషమ్మ అనారోగ్యంతో మంగళవారం మతి చెందారు. ఆమె మృతదేహాన్ని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నర సింహారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను సానుభూతి తెలియజేశారు.శేషమ్మ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, వీరనారాయణరెడ్డి, ఘంటా రవీంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

రూ.2 లక్షల విరాళం అందజేత

ప్రజాశక్తి-సిఎస్.పురం

కనిగిరి పట్టణంలోని ఈద్గా అభివృద్ధికి రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని మాజీ ఎమ్మెల్యే కదిరిబాబూరావు అందజేశారు. సహాయాన్ని మండల పరిధిలోని శీలంవారిపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో కనిగిరి పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలకు రూ.2 లక్షల విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు షేక్ ఫయాజ్, షేక్ అహమ్మద్, కోవిలంపాడు సర్పంచి షేక్ బుజ్జి, కదిరి రమణయ్య, షేక్ సిలార్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

కూలీలతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఉపాధి పనులు పరిశీలన

సిఎస్.పురం : ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ మెంబర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కూలీలు నిర్వహిస్తున్న ఉపాధి పనులను క్షేత్ర స్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూపాధి కూలీలకు మంచినీళ్లకు, గడ్డపార, తట్ట అలవెన్సులు ఇవ్వాలన్నాఉ. మేట్లును కొనసాగించి పారితోషకం ఇవ్వాలన్నారు.

లోకోస్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

లోకోస్ యాప్‌లో స్వయం సహాయక సంఘాల సభ్యుల పూర్తి డేటాను సమగ్రంగా నమోదు చేయాలని వైఎస్‌ఆర్ కెపి ఎపిఎం రమేష్ బాబు తెలిపారు. స్థానిక డిఆర్‌డిఎ కార్యాలయంలో లోకోస్ యాప్ నిర్వహణపై విఒఎలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ లోకోస్ యాప్ శిక్షణలో భాగంగా మండలంలోని విఒఎలను ఆరు గ్రూపులుగా విభజించి స్వయం సహాయక సంఘాల సభ్యుల డేటాను నమోదు చేసే ప్రక్రియపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. లోకోస్ యాప్‌లో వివరాలను

మాట్లాడుతున్న ఎపిఎం రమేష్ బాబు

నమోదు చేసే ప్రక్రియలో చిన్నచిన్న పొరపాట్లు జరిగితే వెంటనే సరి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మనోకుమారి, ఎలోసి నాగభూషణం, అకౌంటెంట్, విఒఎలు పాల్గొన్నారు.

'పేస్'లో వర్క్‌షాపు

టంగుటూరు : వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులలో సజ నాత్మకత పెంపొందుతుందని పేస్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఐఒటి అప్లికేషన్స్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అంశంపై మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐఇఇ హైదరాబాద్ అసోసియేషన్ ప్రతినిధి కె.మదన్‌మోహన్ మాట్లాడుతూ అప్లికేషన్స్ ఇంజినీరింగ్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్ ఉన్నతికి వర్క్‌షాప్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మూర్తి, ట్రిపుల్ ఈ విభాగాధిపతి నాగరాజు, కళాశాల అధ్యాపక సిబ్బంది, పాల్గొన్నారు.

'జగనన్న చేయూత' డబ్బులు ఇవ్వండి సారూ!

కోటపాడు గ్రామ డ్వాక్రా గ్రూపు మహిళల ఆవేదన ● తమకు న్యాయం చేయాలని వేడికోలు

ప్రజాశక్తి-పంగులూరు

జగనన్న చేయూత పథకం కింద వచ్చిన రుణమాఫీ డబ్బులను, తమ గ్రూపులకు రాయకుండా ఇబ్బంది పెడుతున్నారని కోటపాడు గ్రామ డ్వాక్రా మహిళలు ఆరోపిస్తున్నారు. అన్ని గ్రూపులకు చేయూత డబ్బులు వచ్చినా తమ గ్రూపులకు మాత్రం అధికారులు ఇంతవరకు అనుమతి ఇవ్వట్లేదని, కోటపాడు గ్రామంలోని అయిదు డ్వాక్రా గ్రూపు సంఘాలకు చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏడాది క్రితం ఇంటి స్థలాలకు రిజిస్ట్రేషన్ చేయిస్తామని, ఓటిఎస్ డబ్బులు కట్టాలని, మండలంలోని అధికారులు తమపై ఒత్తిడి తెచ్చారని అన్నారు. అయితే తాము కూలినాలి పనులు చేసుకుని బతికే వారమని, ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు చెల్లించే స్తోమత తమకు లేదని చెప్పామన్నారు. అయినా

ఆవేదన వ్యక్తం చేస్తున్న కోటపాడు గ్రామ డ్వాక్రా గ్రూపు మహిళలు

తమ స్థలాలు మొత్తం సొంత స్థలాలని, ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు కాదని చెప్పినా అధికారులు వినిపించుకోలేదని డ్వాక్రా మహిళలు తెలిపారు. అయితే మాకు తెలియకుండా డానే మా గ్రూపులకు పనిచేసే వివోఏ సొంత డబ్బులు చెల్లించిందని చెబుతున్నారని, ఆ విషయం కూడా తమకు తెలియదని అన్నారు. మా సొంత స్థలాలకు ఓటిఎస్ ఎందుకని మహిళలు ప్రశ్నించారు. ఆమె చెల్లించిన డబ్బులు ఇవ్వలేదనే నెపంతో, జగనన్న చేయూత, రుణమాఫీ డబ్బులు తమకు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని డ్వాక్రా మహిళలు 'ప్రజాశక్తి'తో చెప్పారు. ఐదు డ్వాక్రా సంఘాలకు చెందిన 50 మంది మహిళలకు ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. అధికారులు ఇప్పటికైనా చేయూత డబ్బులు తమకు ఇప్పించాలని కోరుతున్నారు. 'ప్రజాశక్తి'తో మాట్లాడిన వారిలో డ్వాక్రా గ్రూప్ మహిళలు గంగవరపు రమాదేవి, గొల్లమూడి జయరాణి, గొల్లమూడి సమాధానం, ముట్లూరి మస్తానమ్మ, గొల్లపూడి నాగమ్మ, కలపాల తిరుపతమ్మ, గంగవరపు సలోమి, పాలపర్తి నాగమ్మ ఉన్నారు.

దోమలను తరిమేద్దాం.. డెంగీని నివారిద్దాం

ప్రజాశక్తి-పంగులూరు

దోమల వల్ల చికున్ గున్యా, డెంగీ, మలేరియా, మెదడువాపు, బోదకాలు వంటి అనేక రకాల వ్యాధులు వస్తాయని, దోమలను నివారించడం వల్ల ఈ రోగాలకు దూరంగా ఉండవచ్చునని పంగులూరు ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ రావి మల్లికార్జునరావు అన్నారు. జాతీయ డెంగీ డే సందర్భంగా, మండల కేంద్రమైన రామకూరు గ్రామంలో డాక్టర్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో, వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివ చెన్నయ్య ఆధ్వర్యంలో డెంగీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఇళ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వారానికి ఒకసారి డ్రైడే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని అన్నారు. రోగాలు వచ్చిన తరువాత బాధపడకుండా, అవి రాకముందే జాగ్రత్త పడాలని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, అనారోగ్యాలు రాకుండా చూసుకోవాలని కోరారు. బై డెంగీ, బై బై డెంగీ, డెంగీని పారద్రోలుదామనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ కృష్ణ కుమార్, సిహెచ్ఓ భారతి, హెల్త్ ఎడ్యుకేషన్ అనూరాధ, సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, మదర్సా, హరిబాబు, ఎల్‌టి చందన, ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం భట్టిప్రోలు, వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యులు శ్రీనివాసరావు, రామలక్ష్మి ఈ ర్యాలీలో పాల్గొని డెంగీ నివారణకు తీసుకోవలసిన చర్యలపై వివరించారు. దోమల ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుందని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమ తెరలు వినియోగించాలని కోరారు.

బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతయ్య, మందా ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ నుండి భవాని సెంటర్ వరకు, పట్టణ ఆరోగ్య కేంద్రాల వరకు ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య సిబ్బంది మరియు మోదేపల్లి ఆరోగ్య సిబ్బంది డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యులు ఎన్ జయచంద్రరావు హాజరై మాట్లాడుతూ సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలన్నారు. మరుగుదొడ్ల గ్యాస్ పైపులకు జాలి కట్టాలన్నారు. ఎయిర్ కండిషనర్లు, టైర్లు, కూలర్లు, పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గొట్టిపాటి జయసింహ, ఎం అనిల్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి నీలం రామకోటేశ్వరరావు, సిహెచ్ఓ వై జయశ్రీ, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు పి నాగమోహన్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ఉన్న 22 సచివాలయాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాధి నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి అవగాహన కల్పించారు. వారంలో ఒకరోజు నీటి నిలువలను పూర్తిగా పారబోసి ఎండబెట్టి తర్వాత నీటిని నింపుకునేలాగా చర్యలు తీసుకుంటే డెంగీకి సంబంధించిన లార్వా అభివృద్ధి కాకుండా ఉంటుందని తెలియజేశారు. ఇంటి ఆవరణలో తాగి పడేసిన కొబ్బరి బోండాలు, వాడకుండా ఉన్న టైర్లు, ఇంటిలోని కూలరులో నీటి నిలువ లేకుండా ఇంటి ముందు ఉన్న మురుగు కాలవలో నీరు లేకుండా చేయడం ద్వారా ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు లేకుండా చేయటం ద్వారా డెంగీ వ్యాధిని నిరోధించవచ్చునని వైద్యాధికారి డాక్టర్ రమీజ్ అహ్మద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమీజ్‌అహ్మద్‌తో పాటు హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శేషగిరిరావు ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, గ్రామాలలో పనిచేస్తున్న అందరు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

బాపట్ల: డెంగీ నివారణకు దోమలను సమూలంగా తరిమికొట్టాలని జిల్లా మలేరియా అధికారి వై రాజకుమార్ అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయం నుంచి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం. దోమలను నివారిద్దాం. డెంగీ వ్యాధి నుంచి ప్రజలను కాపాడదాం అని నినాదాలు చేశారు. బాపట్ల సుశీల నర్సింగ్ హోమ్ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఐసి కాన్ఫరెన్స్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అద్దంకి

జీవిత బీమాలో పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెన్సీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా మహాసభ విశాఖపట్నంలో ఈ నెల 22, 23 తేదీలలో జరుగుతుందని, దీనిని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగిపిండి రామకోటిరెడ్డి అన్నారు. మంగళవారం పట్నంలోని జీవిత బీమా కార్యాలయం వద్ద ఏ.ఓ.ఐ, బిసియు, సిఐటియు నాయకులు ఆల్ ఇండియా మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసియూ బ్రాంచి కార్యదర్శి తోటకూర లక్ష్మీనారా యణ మాట్లాడుతూ ఎల్ఐసిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఏజెంట్లకు అనుబంధంగా సిఐటియు ఉందని, అందరం కలిసి జీవిత బీమాను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాల్సిన అవసరం

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అధ్యక్షులు వినీత్, ఎల్ఐసి ఏఓఐ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె కాలేబాషా, బోడపాటి హనుమంతరావు, తంగిరాల వెంకటేశ్వర్లు, నాయకులు కెవి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అద్దంకి

ఎస్‌డబ్ల్యూఎఫ్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం స్థానిక అభ్యుదయ నగర్‌లోని సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా డిఏవి సుబ్బారావు, అధ్యక్షులుగా డి గంగాధర్‌రావు, ట్రెజరర్ ఎస్‌కె శంషావలి, సహాయ కార్యదర్శిగా జి అనూష, కామేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పి అంజలి, ఈవి ఫణీంద్ర, ప్రచార కార్యదర్శిగా వి శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎం అయ్యపరెడ్డి, ప్రకాశం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా కార్యదర్శి పి తిరుపతిరెడ్డి, ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో నాయకులు మాట్లాడుతూ డిఎంఆర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, డిపో నందు నూతనంగా చార్జ్ వేయాలని, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళా కార్మికులకు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో 9వ రోజు వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథ పాలకుడు సుగుణరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో సాయి పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ రాజు స్పోకెన్ ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్ మ్యాథమెటిక్స్ క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముండ్లమూరు స్కూలు ఉపాధ్యాయులు రాఘవ మాస్టర్ విద్యార్థులకు డ్రాయింగ్ అవగాహన కల్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష రాసి వెళ్లిపోతున్న విద్యార్థినులు

ఎపిఇఎపి పరీక్షలకు 416 మంది హాజరు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు 15-05-2023 సోమవారం నుంచి కళాశాల టిసిఎస్ ఐయాన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి కళాశాలలో, ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు ఈ సంవత్సరం జెఎన్‌టియు, అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు ఎంపిసి వారికి కళాశాలలోని టిసిఎస్ ఐయాన్ సెంటర్‌లో మే 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు, బైపిసి వారికి 22 నుంచి 23 వరకు రోజుకు 2 షిఫ్టులలో ఆన్లైన్‌లో నిర్వహిస్తున్నారని కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ వారి నిబంధనలను అనుసరించి విద్యార్థులను ఉదయం 7.30 గంటల నుంచి 9.00 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3 గంటల వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తామని తెలిపారు. ఎస్‌సి ఎస్‌టి అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద తమ కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. 215 మందికి గాను 208 మంది మధ్యాహ్నం 215 మందికి గాను 208 మంది మొత్తం 430మంది అభ్యర్థులకు గాను 416 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు డాక్టర్ కె శ్రీనివాసరావు పరిశీలకులుగా విచ్చేశారు. డాక్టర్ విడి అనిల్ కుమార్, డెప్యూటీ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు.

హజ్ యాత్రికులకు ఆర్థిక సాయంపై హర్షం

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్ర హజ్ యాత్రికులకు జగనన్న ప్రత్యేక ఆర్థిక సాయం రూ.14.51 కోట్లు విడుదల చేస్తూ జీవో ఆర్టి నెం. 114, ఉత్తర్వులు ఇవ్వడంపై రాష్ట్ర ముస్లిం సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని రేపల్లె నియోజకవర్గం గవర్నమెంట్ ఖాజీ హాజీ సయ్యద్ తయ్యబ్ అహ్మద్ అన్నారు. అనంతరం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ఒక్కొక్కరిపై 80 వేల చొప్పున 1,813 మంది యాత్రికులపై పడిన భారాన్ని వైసిపి ప్రభుత్వం భరించి ముస్లిం యాత్రికులకు భారీ ఊరట కల్పించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్, బెంగళూరు ఎంబార్కేషన్ పాయింట్ టికెట్ ధరలతో సమానంగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ టికెట్ ధరలు ఖరారు చేశారని ఆయన అన్నారు. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు గన్నవరం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు బయలుదేరాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

డెంగీ నివారణ చర్యలు ముమ్మరం

అవగాహన ర్యాలీని ప్రారంభించిన డిఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ప్రజలకు డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించి నివారణ చర్యలు ముమ్మరం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం స్థానిక ప్రకాశం భవనం వద్ద అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రకాశం భవనం నుంచి సర్వజన వైద్యశాల వరకు సాగింది. ఈసందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించి నివారించటమే జాతీయ డెంగ్యూ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. డెంగ్యూ ఒక ఇన్ఫెక్టివ్ కాటు ద్వారా సంక్రమించే ఒక వైరల్ వ్యాధి అని, ఏడిస్ ఈజిప్టిగా పిలువబడే ప్రత్యేక దోమ ద్వారా మానవునిలో వ్యాధి అభివద్ధి చెందుతుందన్నారు. క్లాసికల్ డెంగ్యూ ఫీవర్‌ను 'బ్రేక్ బోన్' ఫీవర్‌గా పిలుస్తారన్నారు. డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ ప్రాణాంతకమైందన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న టైర్లు, కొబ్బరి బోండాలలో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, వీటిని లేకుండా చేయాలని సూచించారు. దోమల నివారణ చర్యలలో భాగంగా వివిధ రకముల స్ప్రేయర్స్, గంబూషియా చేపలు, వివిధ రకాల పరికరాలను ప్రజల అవగాహనకు ప్రదర్శించారు. కార్యక్రములో డిటిసిఒ డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు మరియు సిబ్బంది, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, ఎ.యమ్.ఓ.వి. నాగార్జునరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి

మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలిపేయాలని

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణ నడిబొడ్డున మున్సిపల్ స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలిపేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ సేతు మాధవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డి.సోమయ్య మాట్లాడుతూ 2021లో సదరు స్థలంలో అక్రమంగా నిర్మాణం చేస్తున్న పట్టణానికి చెందిన న్యాయవాదిని అడ్డుకున్నట్లు తెలిపారు. సదర నిర్మాణాలు కూల్చివేసి, కోర్టును సైతం ఆశ్రయించినట్లు పేర్కొనా్రను. మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దీనిపై వ్యాజ్యం నడుస్తోందన్నారు. నేడు అదే స్థలంలో అక్రమ నిర్మాణాల జరుగుతున్నా పట్టనట్లుగా వ్యవహరించడం మున్సిపల్ అధికారుల లోపాయికారీతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. వెంటనే సదరు స్థలంలో జరుగుతున్న నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని, అక్రమంగా మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను కూల్చివేయాలని, నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డీకేఎం రఫీ, పందిటి రూబెన్, జవ్వాజి రాజు, గుమ్మ బాల నాగయ్య, షేక్ నన్నేసా, పారుమంచాల లోకేష్, విజయ్ కుమార్, గుంటూరు విక్టర్, ఏనుగుల సురేష్ కుమార్, బలుసు పాటి కాశయ్య, కట్ట సుబ్బారావు, యద్దనపూడి ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

హైవే నిర్మాణం కోసం భూముల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జాతీయ హైవే రహదారి నిర్మాణం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పలు గ్రామాల్లోని భూములను పరిశీలించారు. ఎన్‌హెచ్-765 కుటం-దోర్నాల రోడ్డు నిర్మాణం కోసం పెద్దారవీడు మండలానికి సంబంధించి రాజంపల్లి, చట్లమిట్ట, వైడిపాడు, సానికవరం గ్రామాలతో పాటు దోర్నాల మండలానికి సంబంధించి చిన్నగుడిపాడు, దోర్నాల గ్రామాల్లో పలు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలోనే మరోసారి భూములను పరిశీలించి అవసరమైన భూములను స్వాధీనం చేసుకుంటామన్నారు. అలాగే వేగవంతంగా రైతులకు పరిహారం కూడా అందజేస్తామని చెప్పారు. ఆయన వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, దోర్నాల తహశిల్దార్ వేణుగోపాల్‌తో పాటు రెవెన్యూ, హైవే సిబ్బంది ఉన్నారు.

భూములను పరిశీలిస్తున్న దృశ్యం

గంగపుత్రులకు అండగా ప్రభుత్వం

- కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ - మత్స్యకార భరోసా చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గంగపుత్రులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. 'వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా' పథకంలో భాగంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఇందుకు అనుబంధంగా ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జిల్లాలోని లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సముద్ర మత్స్యవనరులను సంరక్షించడంలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు యాంత్రిక, మర పడవలతో సముద్రంలో చేపలవేటపై నిషేధం విధించినట్లు తెలిపారు. చేపలవేట నిషేధంతో ప్రభావితమయ్యే ప్రతి మత్స్యకారుని కుటుంబానికి రూ.10 వేల చొప్పన జీవన భృతి ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 5,260 కుటుంబాలకు రూ.5.26 కోట్ల జీవనభతిని నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు వివరించారు. గతంలో రూ.4 వేలుగా ఉన్న ఈ జీవనభతిని రూ.10 వేలకు పెంచడంతో పాటు యాంత్రిక, మర పడవలతో పాటుగా దేశీయ నాటు పడవలపై చేపల వేట చేసే మత్స్యకారులకు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో సంతనూతలపాడు నియోజక వర్గంలో 277 మందికి, ఒంగోలు నియోజక వర్గంలో 3,509 మందికి, కొండపి నియోజక వర్గంలో 1,474 మందికి ఈ ఆర్థిక సహాయం లభించినట్లు వివరించారు. గత ఐదేళ్లుగా జిల్లాలోని అర్హులైన మత్స్యకారులకు రూ.46.88 కోట్ల జీవనభతిని అందించినట్లు తెలిపారు. స్థానిక మత్స్యకారులకు నష్టం కలుగచేస్తున్న తమిళనాడు మర పడవలను అడ్డుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కడలూరు కలెక్టర్‌తో కూడా ఈ విషయంపై తాను మాట్లాడినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఓ.యు.డి.ఎ. ఛైర్మన్ సింగరాజు మీనాకుమారి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, ఆస్కాఫ్ న్యాయ సలహాదారు సైదా, మత్స్యకార సమితి జోనల్ నాయకుడు నాగార్జున, మత్స్యకార సంఘం నాయకులు వాయల మోహన్ రావు, పలు మత్స్యకార సొసైటీల నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఉత్సాహంగా చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌బిజి భవన్‌లో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ ఉత్సాహంగా సాగుతోంది. మంగళవారం పడమటి గాలి నాటిక హీరో పాత్రధారుడు, రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బాలినేని నాగేశ్వరావు క్యాంప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మొబైల్, టి.వితోనే కాకుండా ఏదైనా వారి అభిరుచులకు తగ్గట్టుగా, ఉపయోగకరంగా రొటీన్ కి భిన్నంగా ఉండాలని కోరుకునే తలిదండ్రులకు ఈ క్యాంపులు ఎంతో ఊరటనిస్తున్నాయి. తాత, అవ్వ చెప్పే కథలు, కల్పితాల నుంచి వచ్చే ఊహాశక్తిని పిల్లలలో పెంపొందించడం, ప్రకతి, సమాజం పట్ల ఆసక్తి పెంచడం, స్నేహితులతో ఆటలు, ఇంటి పనిలో సహాయం అలవాటు చేయడం ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పిల్లల సమగ్ర అభివద్ధి కోసం తలిదండ్రులు, పాఠశాలలు మాత్రమే సరిపోవని, వారి కోసం అనేక వేదికలు, వ్యక్తులు, సంస్థలు పని చేయాలన్నారు. పాటలు పాడించడం, నేర్పడం. బొమ్మలు వేయటం నేర్పించాలన్నారు. చిన్నచిన్న ఏకపాత్రలు, పాటలకు నృత్యం నేర్పడం, బొమ్మలు ఉన్న కథల పుస్తకాలను ఇచ్చి చదివించడం, చదివిన కథను చెప్పించడం, చిన్న చిన్న ప్రయోగాలను చేయించడం, ఆకులు, పూలు, స్టాంపులు, కాయిన్స్ ఇలాంటివి సేకరించే అలవాటు చేయడం, చిన్న ఆటలు ఆడించడం, చదరంగం, అంద రినీ భాగస్వామ్యం చేస్తూ సమిష్టితత్వం పెంచేవిధంగా ఈ క్యాంప్ నిర్వహిం చడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు ఈ క్యాంప్ బాగా ఉపయోగపడుతుందని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజ్యలక్ష్మి, సిహెచ్.వినోద్, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులతో చిన్నచిన్న ప్రయోగాలు చేయిస్తున్న దృశ్యం

కుంట భూముల్లోని వారికి న్యాయం చేస్తా..

పలు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితిని ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి కుంట భూములలో ఉంటున్న వారికి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ ఏ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఒంగోలులోని గోపాలనగరం, చాకలికుంట, కమ్మపాలెం, దారావారికుంట, ఊర చెరువు ప్రాంతంలో పర్యటించి ఆయా పరిసరాలను పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఆయా ప్రాంతాలను నీటి వనరులుగా పేర్కొన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అలాంటివి ఏమీ లేవని వారు గుర్తించారు. ఈ ప్రాంతాలలో కొన్నేళ్లుగా పేదలు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నట్లు అధికారులు వారికి వివరించారు. తమకు ఇళ్ల పట్టాలు ఇచ్చి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఈ సందర్భంగా వీరికి విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివాస స్థలాలకు, ఇతర అవసరాలకు ఈ స్థలాలను వినియోగించుకోవాలంటే ముందుగా వీటి స్వభావాన్ని మార్చాల్సి (క్లాసిఫికేషన్ మార్పు) ఉందన్నారు. ఇందుకోసం రికార్డులలో ఉన్న వివరాలను, స్థానికంగా ఉన్న వాస్తవ పరిస్థితిని ప్రభుత్వం దష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో ఉంటున్న పేద ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ సమస్యను వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి దష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని ఆయన ప్రకటించారు. ఈ పర్యటనలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఆర్డీవో విశ్వేశ్వరరావు, డిప్యూటి మేయర్ వేమూరి సూర్యనారాయణ, తహశీల్దార్ మురళి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎమ్మెల్యే బాలినేని